# కేంద్ర బృందంచే చెత్త నిర్వహణ ప్లాంట్ల పరిశీలన



తిరుపతి, జులై 11(సందేశం టైమ్స్):తిరుపతి కార్పొరేషన్ నిర్వహిస్తున్న తూకివాకం, రామాపురం చెత్త నిర్వహణ ప్లాంట్లను కేంద్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి (అమృత్ పథకం) ఇషా కాలియా, సాంకేతిక సలహాదారుడు రోహిత్ కక్కర్, రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్ కమిషనర్ ఎన్.మౌర్యతో కలిసి పరిశీలించారు. తూకివాకం వద్ద గల మురుగునీటి శుద్ధి కేంద్రం, తడి, పొడి చెత్త, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను పరిశీలించారు. మురుగునీరు శుద్ధి చేసి ప్రైవేటు ఫ్యాక్టరీలకు, పంటలకు సరఫరా చేస్తున్నామని కమిషనర్ వివరించారు. రామాపురంలో చెత్త నిర్వహణతో వచ్చిన ఎరువును పొలాలకు, ప్లాస్టిక్ వ్యర్థాలను సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ నిర్వహణపై కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ఈ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి, మునిసిపల్ ఇంజినీర్లు తదితరులున్నారు.

# భార్య హత్య కేసులో భర్తకు యావజ్జీవ శిక్ష

బెలగాం/కొమరాడ,జులై 11(సందేశం టైమ్స్): భార్య హత్య కేసులో భర్తకు యావజ్జీవ శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానాను విధిస్తూ రెండో అదనపు జిల్లా కోర్టు న్యాయాధికారి ఎస్.దామోదరరావు తీర్పు చెప్పారని ఎస్పీ మాధవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొమరాడ మండలం నయా గ్రామానికి చెందిన మండంగి గణపతి తన భార్య పులమమ్మను 2019న మే 26న రాత్రి 11 కత్తితో పొడిచి హత్య చేశా డు. దీనిపై అప్పట్లో కొమరాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి ఎస్ఐ ఎం.రాజేష్, పార్వతీపురం రూరల్ సీఐ జి.రాంబాబు దర్యాప్తు చేపట్టారు. కోర్టులో తగిన సాక్ష్యాధారాలు సమర్పించారు. గణప తి చేసిన నేరం రుజువు కావడంతో ఆయనకు శిక్ష విధిస్తూ న్యాయాధికా రి తీర్పు చెప్పారని ఎస్పీ వివరించారు.

# తాళంవేసిన ఇంటిని టార్గెట్ చేసిన దొంగలు

## దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఏఎస్సై శేషారెడ్డి బీరువా పగలకొట్టి రూ.1.10 లక్షల నగదు అపహరణ



సింగరాయకొండ, జులై 11(సందేశం టైమ్స్): తాళంవేసిన ఇంటిని దుండగులు టార్గెట్ చేశారు. ఇంటిలో ఎవరూ లేనిసమయంలో ఇంటి తలుపు తాళాలు పగలకొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాతాళం పగలకొట్టి అందులో ఉన్న రూ. 1.10 లక్షలు నగదు, రెండు జతల వెండి పట్టీలను అపహరించుకొని పోయారు. ఈ సంఘటన స్థానిక ప్రశాంతి హాలు ఎదరుగా ఉన్న బజారులో రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. సింగరాయకొండ ప్రశాంతి హాలు సెంటర్‌గా ఉన్న వీధిలో పఠాన్ రఫీ వెల్డింగ్ పనిచేస్తూ జీవనం గడపుతూ ఉంటారు. మోహరం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఈతమొక్కల బంధువుల ఇంటికి వెళ్లారు. మరలా తిరిగి పఠాన్ రఫీ సాయంత్రం ఒక్కరే ఇంటికి వచ్చారు. అనంతరం స్నానంచేసి పనిమీద బయటకు వెళ్లారు. గురువారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చారు. గేటుకు వేసిన తాళం పగలకొట్టి ఉండటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. లోపలివెళ్లి చూడగా ఇంటితాళం, బీరువాతాళం పగలకొట్టి అందులో ఉన్న నగదు రూ. 1.10 లక్షలు, వెండి పట్టీలు దోచుకెళ్లారు. సమాచారం అందుకొన్న పోలీసులు డ్వాగ్ స్వాడ్, వేలిముద్రల సేకరణ బృందాలను రంగంలోకి దింపారు. పఠాన్ రఫీ ఫిర్యాదు మేరకు ఏఎస్సై శేషారెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 14 ఆవులు మృత్యువాత



## సంఘటనా స్థలిలో ఆవుల కళేబరాలు జాతీయ రహదారిపై వ్యాన్ బోల్తా

దెందులూరు,జులై 11(సందేశం టైమ్స్):మండలంలోని సోమవరప్పాడు పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై వ్యాన్ బోల్తా పడి 14 ఆవులు మృత్యువాత పడ్డాయి. విశాఖపట్నం నుంచి గుంటూరు పశువుల సంతకు తరలిస్తుండగా వ్యాన్ బోల్తా పడడంతో వ్యాన్‌లో ఉన్న 30 ఆవులలో 14 ఆవులు మృతి చెందాయి. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్యకృష్ణ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన పశువులను పరిశీలించారు. అనుమతి లేకుండా పశువులను సంతకు తరలించే వారిపై కేసులు నమోదు చేయాలని, పోలీసులు నిత్యం తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. సీఐ రాజశేఖర్, ఎస్ఐ శివాజీ బీజేపీ నాయకులతో చర్చలు జరిపి అను మతి లేకుండా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటా మన్నారు. వ్యాన్ బోల్తా సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. చీకటి ప్రభుచౌదరి, శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుల అరెస్టు



గజపతినగరం,జులై 11(సందేశం టైమ్స్):స్థానిక రైల్వేస్టేషన్ కాలనీలో చోరీకి పాల్పడిన నిందితులను పట్టుకుని అరెస్టు చేశామని సీఐ జీఏవీ రమణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లా గోరంట్ల గ్రామా నికి చెందిన చిల్లర సురేష్, జల్లేపల్లి వెంకటేశ్వరరావు, దాసరి సుభాష్, విజయవాడ రామలింగేశ్వర కాలనీకి చెందిన నాగవీర భాస్కరరావులు మధ్యాహ్నం రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో అనుమానా స్పదంగా తిరుగుతున్నట్లు సమాచారం అందిందని తెలిపారు. ఈ మేర కు సిబ్బంది సహాయంతో దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకుని విచా రణ చేపట్టగా నేరం అంగీకరించారని చెప్పారు. ఈనెల 1వ తేదీన కారు ను అద్దెకు తీసుకుని సాలూరు మండలంలోని మక్కువ గ్రామంలో శంబర పోలమాంబ అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో సాలూరు పట్టణంలో తాళంవేసి ఉన్న ఇంటిలో చోరీకి పాల్పడ్డారని ఆయన తెలిపారు. అనంతరం తిరుగు ప్రయాణంలో గజపతినగరం రైల్వేస్టేషన్ కాలనీలో తాళంవేసి ఉన్న పాండ్రంకి పార్వతి ఇంటిలో చోరీకి పాల్పడ్డారని చెప్పారు. 200 గ్రాముల వెండి, రూ. 10వేల నగదు చోరీ జరిగినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు. నిందితుల నుంచి 200 గ్రాముల వెండితో పాటు రూ. 1150నగదు, కారును సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ కె.కిరణ్‌కుమార్‌నాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీ కోసం మధ్యవర్తిత్వం అవసరం




గిద్దలూరు టౌన్,జులై 11(సందేశం టైమ్స్): ప్రస్తుత సమాజంలో కోర్టు కేసులు త్వరగా పరిష్కరించుకోవడం కోసం మధ్యవర్తిత్వానికి చాలా ప్రాధాన్యత ఏర్పడిందని జూనియర్ సివిల్ న్యాయాధికారి, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి ఏ ఓంకార్, కే భరత్‌చంద్ర అన్నారు. దేశం కోసం మధ్యవర్తిత్వం అవగాహన వారోత్సవాలలో భాగంగా స్థానిక కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయగా న్యాయాధికారులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు కోర్టుల వద్ద ముగ్గురు మధ్యవర్తులను ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారు నియమించినట్లు తెలిపారు. వీరు వారికి కేటాయించిన కేసుల్లో ఇరుపార్టీలకు సత్వర పరిష్కారానికి మధ్యవర్తులు చూపించాల్సిందిగా తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని మధ్యవర్తిత్వం ద్వారా తమ కోర్టు కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ఈసందర్భంగా 1కే వాక్‌ను కూడా నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీఎన్ శేషశైనారెడ్డి, ఉపాధ్యక్షుడు బి.ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఎ.తిరుమలప్రసాద్, అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడర్ డి.సంగీతరావు, న్యాయవాదులు పిడతల రాజశేఖర్‌రెడ్డి, కె.హిమశేఖర్‌రెడ్డి, కె.పోలయ్య పాల్గొన్నారు.

# గురుకుల కళాశాల విద్యార్థిని మృతి

## ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టిన విద్యార్థిని బంధువులతో మాట్లాడుతున్న ఆర్డీవో అంబరీష్

## మృతిపై అనుమానాలు   బంధువుల ఆందోళన



భీమడోలు,జులై 11(సందేశం టైమ్స్):పోలసానపల్లి బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రథ మ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందింది. కళాశాలలో మధ్యా హ్నం 3.30 గంటల వరకూ మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ అనంతరం సాయంత్రం ఈ సంఘటన చోటు చేసుకుంది. భీమడోలు శివారు అర్జావారిగూడెం గ్రామా నికి చెందిన లేళ్ల మానస (16) అప్పటి వరకు తల్లి దండ్రులు మరియమ్మ రాజుతో ఉల్లాసంగా సమావేశం లో ఉందని చెబుతున్నారు. తర్వాత కొద్దిసేపటికే మృతి చెందినట్లు తెలియడంతో తల్లిదండ్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. చున్నీతో ఉరివేసుకుని మృతి చెందినట్లుగా కళాశాల అధికారులు చెబుతుండగా తల్లిదండ్రులు, బంధువులు ఖండిస్తున్నారు. పాఠశాల అధికారులు, అధ్యాపకులు ఏదో చేశారని అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. మానస అపస్మారక స్థితిలో ఉండడంతో కళాశాల యాజమాన్యం మానసను భీమడోలు ప్రభుత్వ సామాజిక వైద్య కేంద్రానికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.గురుకుల కళాశాల విద్యార్థిని మానస మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తమతో ఉల్లాసంగా గడిపిన కుమార్తె అంతలోనే ఎలా చనిపోతుందని తల్లి దండ్రులు, బంధువులు ప్రశ్నిస్తున్నారు. మృతిపై అను మానాలు వ్యక్తం చేస్తూ తమకు న్యాయం చేయాలం టూ ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టి నినాదాలు చేశారు.పోలసానపల్లి గురుకుల కళాశాలలో విద్యార్థిని మృతి సంఘటన సమాచారం తెలుసుకున్న ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ విల్సన్, తహసీల్దార్ రమాదేవి కళాశాలను సందర్శించారు.ల

